ఎమ్మెల్యే విజయుడికి వినతిపత్రం అందజేస్తున్న కిశోర బాలికల కమిటీ

ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి

రాజోళి, నవంబర్ 9 : రాజో జి ఇంటర్, డిగ్రీ కళా శాలు మంజూరు చేయాలని అలం పుల్ ఎమ్మెల్యే విజయుడికి కిశోర బాలికల కమిటీ విద్యార్థులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాన్ దొడ్డికి గ్రామానికి రాగా, విద్యార్థులు ఈ మేరకు కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

ఎమ్మెల్యే విజయుడికి ఆహ్వానం

అయిజ, నవంబర్ 9 : అలం పుల్ లోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళా శాలలో ఈ నెల 11న జరుగనున్న మౌ లానా అబుల్ కలాం ఆజాద్ 136వ జ యంతోత్సవాలకు హాజరుకావాలని అలంపూర్ ఎమ్మెల్యే విజ యుడును ప్రిన్సిపాల్ ఎలిజబెత్ సుహా సిని ఆహ్వానించా రు. శనివారం కర్నూల్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రిన్సిపాల్ ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి

బుద్ధారంలో బీఆర్ఎస్ నాయకుడు శేఖర్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

గోపా ఠీట, నవంబర్ 9 : మండలంలో శనివారం జరిగిన శుభకార్యాలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హాజరయ్యారు. చెన్నూరులో బీఆర్ఎస్ నాయకుడు బత్తుల శ్రీశైలం కూతురు సుప్రజ ప్రధాన వేడుకకు హాజ రైవధువు ఆశీర్వదించారు. అలాగే బుద్ధారంలో బీఆర్ఎస్ నాయకుడు యేశమోని శేఖర్ నూతన గృహ ప్రవేశం జరుగనుండగా, అక్కడికి వెళ్లి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట డీసీఎంఎస్ వైస్ చైర్మన్ పాత్లావత్ హర్యానాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల బాల్‌రాజు, రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షులు శేఖర్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ చంద్ర శేఖర్ మాజీ సర్పంచ్ వెంకటయ్య, శేషిరెడ్డి, శివకుమార్, మాజీ ఎంపీటీసీ శేఖర్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాంబా బూపు, మొగులాలు, నాగరాజు, కృష్ణారావు, రవి, రాజు ఉన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి లక్ష్మి

గద్వాల టౌన్, నవంబర్ 9 : చట్టాలపై ప్రతిఒక్కరికీ అవగా హన ఉండాలని సీనియర్ సివిల్ కోర్టు జడ్జి లక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల కళాశాలను శనివారం ఆమె పరిశీలించారు. అనంతరం జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవితంలో తప్పులు చేయడం సహజమని కాని వాటిని సరిదిద్దుకుని ముందుకు వెళ్లినప్పుడే విజయం సాధిస్తామన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు లీగల్ పుస్తకం ఏర్పాట చేస్తామన్నారు. ఈ పుస్తకంలో సమస్యలు రాస్తే పరిష్కరి స్తాకుని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది రాజేందర్, ఇక్బాల్, ప్రిన్సిపాల్ పార్వతి పాల్గొన్నారు.

సంత స్థలం కోసం సంతకాల సేకరణ

సంతకాలు సేకరిస్తున్న సంత పరిరక్షణ సభ్యులు

పెబ్బేరు, నవంబర్ 9 : పెబ్బేరులో సంత నిర్వ హించే స్థలాన్ని కాపాడు కొనేందుకు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సంతకాల సేకరణ నిర్వహించారు. సంతకు వచ్చిన ప్రజల నుంచే గాకుండా, స్థానికుల నుంచి పెద్దఎ త్తున సంతకాలు సేకరించారు. ప్రస్తుతం సంత జరిగే వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన 30.19 ఎకరాల ఇనాం భూమిని పలువురి పేరిట ఓఆర్‌సీ ఇవ్వడంతో సంత ఎక్కడ నిర్వ హించాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఈ నేప థ్యంలో పెబ్బేరు సంత పరిరక్షణ కమిటీ ఏర్పడి..సమస్యను ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు గానూ పలు రకాలుగా ఆందో ళనలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ నేప థ్యంలోనే ప్రజల సంతకాలను సేకరించి, వారి మద్దతు కూడగట్టినట్లు నిర్వా హకులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

★**నిరుద్యోగ యువతి, యువకులకు** జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం (పార్ట్ టైం/ఫుల్ టైం) కలదు. ఆసక్తి గల వారు వెంటనే సంప్ర।।సెల్: 6281742143

NTK-335017

WANTED

★**Supervisors, Sales Exicutives,** Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.

NT-339365-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

సర్వేలో తప్పల్లేకుండా వివరాలు నమోదు చేయాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, నవంబర్ 9 : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా కాలనీ, రాంనగర్ కాల నీల్లో సర్వే జరుగుతున్న తీరును శనివారం కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే జరుగుతున్న వివరాలు సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మున్సిపాలి టీలోని మొత్తం 170ఈబీలలో సర్వే మొదలు పెట్టాలని సూచించారు. 14మంది సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు పర్య వేక్షణ చేయాలన్నారు. కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో సహకరించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ పూర్ణచంద్ర, ఆర్డీవో సుబ్రమణ్యం, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి , కలెక్టర్ వెంట ఉన్నారు.

పెబ్బేరులో సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

• అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

పెబ్బేరు, నవంబర్ 9 : సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వ హించాలని అదనపు కలెక్టర్ వెంక టేశ్వర్లు ఆదేశించారు. శనివారం ఆయన పెబ్బేరులో జరగుతున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లతో ఆయన మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వేకు ప్రజలు సహకరించి తగిన వివరాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వీరాయపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో, తాసీల్దార్

వనపర్తి పట్టణంలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

పెద్దమండడి మండలంలో..

పెద్దమండడి, నవంబర్ 9 : సమగ్ర కుటుంబ సర్వేలో తప్పులు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయాలని ఎంపీడీవో సద్గుణ, తాసీల్దార్ సరస్వతి ఎన్యుమరేటర్లకు సూచించారు. శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో కొన సాగుతున్న సర్వేను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ వివరాలు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు నమోదు చేయాలన్నారు. అదేవి ధంగా గ్రామాల్లోని ప్రజలు ఎన్యుమరేటర్లు ఇంటింటికి వచ్చినప్పుడు ప్రజలు వారికి సహకరించి పూర్తి వివరాలను తెలియజేసి నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ గణేశ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి

• కలెక్టర్ సంతోష్

గద్వాల అర్బన్, నవంబర్ 9 : సమగ్ర కుటుంబ సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని రెండో రైల్వే గేటు, అశోక్‌నగర్ కాల నీల్లో శనివారం నిర్వ హిస్తున్న సర్వేను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా ఇంటి యజమానితో పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, తాసీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

సర్వేను సమగ్రంగా చేపట్టాలి

ఇటిక్యాల, నవంబర్ 9 : సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మండలంలోని పెద్దదున్నెలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను శనివారం కలెక్టర్ సంతోష్ పరిశీలించారు. అంతకు ముందు మండల కేంద్రంలో బీఎ ల్‌ఓలను కలిసి ఓటరు నమోదు ప్రక్రియను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో శ్యాంసుందర్, తాసీల్దార్ నరేందర్, ఎంపీడీవో మహ్మద్ అజర్ మోయిద్దీన్ అధికారులు ఉన్నారు.

సర్వే వివరాలను పరిశీలిస్తున్న సీఈవో కాంతమ్మ

సర్వే వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

మల్దకల్, నవంబర్ 9 : సమగ్ర కుటుంబ సర్వేను వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎన్యుమరేటర్లను జెడ్పీ సీఈవో కాంతమ్మ ఆదేశించారు. మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను శనివారం అధికారులు ప్రారంభించారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను జెడ్పీ సీఈవో కాంతమ్మ పరిశీలించారు. అలాగే మండలంలోని తాటికుంట, అడవిరావుపల్లి, ఎల్కూర్, మద్దలబండ, పెద్దతండా గ్రామాల్లో అధికారులు సర్వేను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అంజనేయు రెడ్డి ఎంపీవో రాజశేఖర్, సూపర్ వైజర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

గట్టు, నవంబర్ 9 : సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వ హించాలని తాసీల్దార్ సరి తాణి ఎన్యుమరేటర్లకు సూచించారు. మండలకేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను ఆమె ఎంపీడీవో చెన్నయ్యతో కలిసి శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజు, ఈజీఎస్ ఏపీవో స్వామి తదితరులు పాల్గొన్నారు.

పెద్దదున్నెలో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

సమగ్ర కుటుంబ సర్వే షురూ..

అయిజ, నవంబర్ 9 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే షురూ అయ్యింది. శనివారం అయిజ, అలం పుల్, ఉండవెల్లి మండలాల్లోని గ్రామాలు, అయిజ, అలంపూర్ మున్సిపాలి టీల్లో ఎన్యుమరేటర్లు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. ఎంపీడీవోలు, కమిషనర్లు, మేనేజర్లు క్షేత్ర స్థాయిలో పర్య టించి ఎన్యుమరేటర్లకు వస్తున్న సందేహాలను నివృత్తి చేశారు. సర్వేలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి సమగ్ర మైన సమాచారం నమోదు చేయాలని సూచించారు. కుటుంబంలోని సభ్యులు ఇంటి దగ్గర ఉండి సమాచారం అందించాలని వారు సూచించారు.

గ్రామాల్లో కుటుంబ సర్వే

వడ్డేపల్లి, నవంబర్ 9 : మండలంలోని ఆయాగ్రామాల్లో ప్రత్యేకంగా నియమించిన సిబ్బంది ద్వారా కుటుంబ సర్వేను చేప ట్టారు. ఈ నెల 24వ తేదీ వరకు కొన సాగుతుందని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. రోజుకు పదిఇండ్లు సర్వే చేయాలని టార్గెట్ పెట్టామన్నారు.

సర్వేపై అసత్య ప్రచారాలు నమ్మొద్దు

గద్వాల, నవంబర్ 9 : సమగ్ర కుటుంబ సర్వేపై అసత్య ప్రచారాలు నమ్మవద్దని కలెక్టర్ సంతోష్ ప్రజలకు శనివారం ప్రకటనలో సూచించారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విజయవంతంగా కొనసాగుతుందన్నారు. సర్వేపై ఎవరూ అసత్య వార్తలు ప్రచురిం చొదని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేను ఖచ్చిత సమాచారంతో ఎన్యుమరేటర్లు నమోదు చేస్తున్నారన్నారు. సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రణాళికాబద్ధంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో విజయవంతంగా చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు నిర్భయంగా పూర్తి సమాచారాన్ని ఎన్యుమరేటర్లకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు.

ఇమామ్, మౌజమ్‌ల జీతాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

వనపర్తి టౌన్, నవంబర్ 9 : ఇమామ్, మౌజమ్‌ల జీతాలు వెంటనే ప్రభుత్వం చెల్లించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు షేక్ జహంగీర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని శనివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ముస్లింల జీవితాల్లో వెలు గులు నింపుతామని ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి ముస్లిం డిక్లరేషన్ పేరిట నట్టేట ముంచారన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ముస్లిం డిక్లరే షన్ బడ్జెట్‌లో ముస్లింలకు రూ.4వేల కోట్లు కేటా యిస్తామని సాక్షాత్తు అప్పటి పీసీసీ అధ్యక్షుడు ఇప్పటి సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడి దాదాపు 11నెలలు గడుస్తున్నా ముస్లింల సంక్షేమంపై ప్రభుత్వం ఇప్పటిదాకా ఏ ఒక్క వాగ్దానాన్ని నెర వేర్చలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మైనార్టీ సబ్ ప్లాన్ ఇస్తామని మాట ఇచ్చి, సబ్సిడీ రుణాలు, యువత, మహిళల కోసం రూ.100కోట్లు, పదో తరగతి పాస్ అయితే రూ.10వేలు, ఇంటర్ పాసైతే రూ.14వేలు, డిగ్రీ పాసైతే రూ.25వేలు ముస్లిం యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. అధికారంలోకి వస్తే మసీదుల్లో పనిచేసే ఇమామ్, మౌజమ్‌ల జీతాలు రూ.5వేల నుంచి రూ.12వేల పెంచుతామని హామీ ఇచ్చారని, పెంచే మాట పక్కన పెడితే నాలుగు నెలల నుంచి ఇమామ్, మౌజన్‌లకు జీతాలు రాక నరక యాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో ముస్లిం ప్రజాప్రతినిధులు, మంత్రులు సమస్యను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు.

ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి

వెంకటేశ్ (ఫైల్)

రేవల్లి, నవంబర్ 9: ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని నాగపూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకున్నది. హెడ్ కానిస్టేబుల్ చంద్ర శేఖర్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన దొడ్డి వెంకటేశ్(32) కౌలు తీసుకున్న పొలంలో పత్తి తెంప డానికి కూలీలు ట్రాక్టర్‌లో తీసుకెళ్లాడు. వారిని అక్కడ దింపి మధ్యాహ్నం వేరే పనికోసం పొలంలో ఉన్న ట్రాక్టర్‌ను తీసు కొస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పక్కన రోడ్డు పక్కన ఉన్న గుంతలో ట్రాక్టర్ బోల్తా పడింది. చుట్టూ పక్కన ఉన్న వారు వెంటనే స్పందించి వెంకటేశ్‌ను కాపాడే ప్రయత్నం చేసిన లాభం లేక పోయింది. ట్రాక్టర్ నుంచి డీజిల్ రావడంతో మంటలు చెలరేగి ట్రాక్టర్ పూర్తి కాలిపోయింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ కింద ఇరుక్కుపోయిన వెంకటేశ్ కాలి పోయి మృతిచెం దాడు. భార్య పావని ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు. ఒకే కుటుంబంలో 9నెలల కింది తండ్రి విద్యుదా ఘాతానికి గురై మృతిచెందాడు. ఇప్పుడు కొడుకు మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నవి. మృతుడికి భార్య, కుమారుడు, కుమారై ఉన్నారు.

మహిళా మృతదేహం లభ్యం

హారిక (ఫైల్)

అయిజ, నవంబర్ 9 : అలంపూర్ సమీపంలోని తుంగభద్రా నదిలో ఓ మహిళా శవం లభ్యమైంది. ఉండవెల్లి ఎస్సై మహేశ్ కథనం మేరకు బొంకూరు గ్రామానికి చెందిన హారిక (40) శుక్రవారం ఉదయం బొంకూరులోని ఇంటి నుంచి తప్పిపోయినట్లు ఉండవెల్లి పోలీస్‌స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని తెలిపారు. శనివారం తుంగభద్రలో హారిక మృతదేహం లభించడంతో మృతురాలు భర్త నాగరాజును పరిశీలించాలని కోరడంతో హారిక భౌతికాయ మేనని గుర్తించినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని అప్పగించినట్లు తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో తాడిపర్తి వాసి మృతి

రాఘవేందర్‌గౌడ్ (ఫైల్)

గోపాల్‌పేట, నవంబర్ 9 : కర్ణాటకలోని గుల్బర్గా జిల్లా కమలాపూర్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని తాడిపర్తికి చెందిన వ్యక్తి మృతిచెందాడు. గ్రామస్తుల కథనం మేరకు గ్రామానికి చెందిన రాఘవేందర్‌గౌడ్ (50) హైదరాబాద్‌లోని ఉప్పల్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఇది ఇలా ఉండగా రాఘవేంద్ర గౌడ్ హైదరాబాద్ యూసుఫ్ గూడకు చెందిన భార్గవ కృష్ణ కుటుంబ సభ్యులను కారులో తీసుకొని గానగాపూర్ దత్తాత్రేయ క్షేత్రానికి వెళ్తుండగా కమలాపూర్ వద్ద ఎదురుగా వస్తున్న బొలేరో కారును ఢీ కొట్టింది. దీనితో కారులో ప్రయాణిస్తున్న భార్గవ కృష్ణ అతడి భార్య సంగీత, కుమారుడు ఉత్తమ్ రాఘవతో పాటు రాఘవేంద్రగౌడ్ అక్కడికక్కడే మృతిచెందారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను కమలాపూర్ ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. మృతుడికి భార్య , ఇద్దరు కుమారులు ఉన్నారు.

క్రీడలకు అనువుగా జిల్లా పోలీస్ గ్రౌండ్

• ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, నవంబర్ 9 : క్రికెట్‌కు అనువుగా జిల్లా పోలీస్ గ్రౌండ్ ఉందని ఎస్పీ రావుల గిరి ధర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణలోని పోలీసు క్రీడా మైదానంలో వనపర్తి అభి క్రికెట్ స్పోర్ట్స్ అకాడమీ, మహబూ బ్జగర్ పెవిలియన్ క్రికెట్ క్లబ్ అకాడమీ ఇరు జట్లు కలిసి శనివారం ఫ్రెండ్లి క్రికెట్ మ్యాచ్ ఆడారు. ఈ మ్యాచ్‌లో వనపర్తి జట్టు విజయం సాధిం చింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం పోలీసు మైదానాన్ని క్రికెట్‌కు అనుకూలంగా మార్చామన్నారు. అనంతరం విజేతగా నిలిచిన జట్టుకు ఎస్పీ బహుమ తులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వనపర్తి బీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై శివకుమార్, అభి క్రికెట్ అకాడమీ కోచ్ శ్రీరాం బాబు, మహబూ బ్జగర్ పెవిలియన్ క్రికెట్ క్లబ్ పాషా, జిల్లా పోలీస్ గ్రౌండ్‌లో శిక్షణ పొందు తున్న క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు పరిచయం చేసుకుంటున్న ఎస్పీ

మున్సిపల్ సిబ్బందికి సొంతఖర్చులతో బీమా

ఆత్మకూరు, నవంబర్ 9 : మున్సిపాలిటీ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిన విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య, వాటర్ సప్లయర్స్ తదితర సిబ్బందికి చైర్‌పర్సన్ సొంత ఖర్చులతో బీమా చెల్లించారు. కార్మికుల సురక్ష, సంక్షేమం కోసం చైర్‌పర్సన్ గాయిత్రీయాదవ్ శనివారం ఔట్ సోర్సింగ్ సిబ్బందికి పోస్టల్‌శాఖలో బీమా చేయించారు. పోస్ట ఆఫీసు వారు అందిస్తున్న సమగ్ర రక్షణ పాలసీ ఒక్కొక్కరికీ రూ.750 ఏడాదికి బీమా చెల్లించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శశిధర్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, పాలకవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

11న విగ్రహాల ప్రతిష్ఠాపన

అయిజ రూరల్, నవంబర్ 9 : మండలంలోని గుడి దొడ్డిలో ఈ నెల 11వ తేదీన పార్వతీ, గణపతి విగ్ర హాల ప్రతిష్ఠాపన ఉదయం 10:30గంటలకు నిర్వ హిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో అంతర్రాష్ట్ర భజన పోటీలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9705077927, 9704040322, 7981797910 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని చెప్పారు.

సర్వేలో కురువగా నమోదు చేయాలి

వడ్డేపల్లి, నవంబర్ 9 : కులగణన సర్వేలో కురువ అనే కులం మాదాసి, మాదారి కురువ ఎస్సీ జాబితా సీరియల్ నెంబర్ 30లో ఉన్నట్లుగానే కులగణన సర్వేలో నమోదు చేయాలని మదాసి కురువలు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని శాంతినగర్‌లో కురువ కమ్యూనిటీ హాల్‌లో కురువ సంఘ ప్రధాన కార్యదర్శి పల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిమావేశంలో ఈ మేరకు వెల్లడించారు.

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

మదనాపురం, నవంబర్ 9 : రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాల్లోనే విక్రయించాలని మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్ అన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం కొత్తకోట పట్టణంలో పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కిసాన్ సెల్ జిల్లా అధ్య క్షుడు వేముల శ్రీనివా రెడ్డితో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో రవీందర్ డ్డి, పీఏసీసీఎస్ సీఈవో బాలరాజు, రైతులు మోహన్ రెడ్డి జలందర్ డ్డి, రాములు యాదవ్, రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్‌కు సన్మానం

మదనాపురం, నవంబర్ 9 : గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ గోవర్ధన్ సాగర్‌ని కొత్తకోట సగర ఉప్పర యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సగర సంఘం జిల్లా అధ్య క్షుడు తిరుపతయ్య సాగర్ , సభ్యులు కురుమూర్తిసాగర్, నరేంద్ర సాగర్, జయరాములు, సురేశ్ సాగర్, వినో ద్ సాగర్, కురు మూర్తి, రమేశ్ సాగర్, రాజా బాబు, కృష్ణ, విజయ్‌కుమార్, రామంజ నేయులు, సురేశ్, నవీన్ సాగర్ ఉన్నారు.

స్థలం పరిశీలన

గట్టు, నవంబర్ 9 : వడ్ల కొనుగోలు కోసం కేంద్రాలను పీఏసీసీఎస్ చైర్మన్ క్యామ వెంకటేశ్ సీఈఓ నర్సింహులుతో కలిసి శనివారం పరిశీలించారు. గట్టు, మాచర్ల, పెంచికలపాడు, ఆలూరు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలు అందించడంతోనే..

అయిజ, నవంబర్ 9 : మండల స్థాయిలోని ఉద్యోగ విధుల్లో ఉత్తమ సేవలు అందించడంతో ప్రజల నుంచి మన్ననలు పొందేందుకు అవకాశం ఉంటుందని సింగిల్ విండో అధ్య క్షుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఎంఈవోగా విధులు నిర్వహిస్తున్న నర్సిం హాలు వడ్డెపల్లి ఎంఈవోగా బదిలీ కావడంతో సన్మాన కార్యక్రమం నిర్వ హించారు. అనంతరం బదిలీ అయిన ఎంఈవో నర్సిం హాలుతో పాటు కొత్త ఎంఈవో రాములను ఉపా ధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో రాజోళి ఎంఈవో భగీర థరెడ్డి, హెచ్ఎం నర్సింహులు, ఉపాధ్యాయులు జగపతిరెడ్డి, రవీంద్ర, ఆనంద్‌రాజు, సురేశ్, కృష్ణ, భీమేశ్వర్ డ్డి, భద్రయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పాన్‌గల్, నవంబర్ 9 : మండలంలోని చింతకుంట మాజీసర్పంచ్ తిరుపతయ్య(56) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ